## ఖమ్మం జిల్లాలో ఒక ఎకరం ఎండి పోవద్దు



- రాష్ట్ర మంత్రి పొంగులేటి
- ఆర్థిక పరిస్థితులను బాగు చేస్తూ హామీల అమలు
- రాబోయే వారం రోజులలో రైతు భరోసా, సన్న వడ్ల బోనస్ నిధులు జమ
- 11 కోట్లతో అమ్మగూడెం లింకు రోడ్ల నిర్మాణానికి చర్యలు
- నేలకొండపల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి పొంగులేటి

3


# కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )

బుధవారం 12 మార్చి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


# మరో పోరాటానికి సిద్ధం కండి



- బిఆర్ఎస్ ఎల్పీ సమావేశంలో కెసిఆర్
- రాష్ట్రంలో అటకెక్కిన అభివృద్ధి, సంక్షేమం
- ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలకు సిద్ధం కావాలి
- కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ఆరోపణలు తిప్పి కొట్టాలి
- ఎండుతున్న పంటలకు సాగునీటి కోసం రైతులతో ఉద్యమించాలి
- మహిళలకు ఇచ్చిన హామీలపై ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలి
- రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేకత, అవినీతిపై సమర శంఖం పూరించాలి
- బిఆర్ఎస్ నేతలకు దిశా నిర్దేశం చేసిన కేసీఆర్

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ అటకెక్కిందని అన్ని ప్రాంతాల్లో సాగునీటి వస్తలేక పంటలు ఎండిపోతున్నాయని రైతులు ప్రజలకు మద్దతుగా రాజీలేని పోరాటాలు నిర్వహించాలని టిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ టిఆర్ఎస్ ఎల్ పి సమావేశంలో ముఖ్య నాయకులకు దిశ నిర్దేశించేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన జరిగిన బిఆర్ఎస్ ఎల్పీ సమావేశంలో కెసీఆర్ మాట్లాడుతూ...బిఆర్ఎస్ మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని అన్నారు. ప్రధానంగా తెలంగాణ ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ అవినీతి పై, ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై చీల్చి చెండాడాలనీ అన్నారు. బిఆర్ఎస్ మీద రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న తప్పుడు నిందలను తిప్పి

మిగతా 2లో..

## ప్రశాంతి హాస్పిటల్ మరో ఘనత




- మరో మహిళకు పునర్జన్మనిచ్చిన వైద్యులు
- ఆసుపత్రి రుణం ఎప్పటికీ తీర్చుకోలేను... పేషంట్ షేక్ నజీమా
- "ప్రశాంతి"లో అత్యంత అరుదైన శస్త్రచికిత్స
- 6 గంటల ఆపరేషన్తో మహిళ ప్రాణాన్ని కాపాడిన వైద్య బృందం

4




## రుణమాఫీ కానీ రైతుల పరిస్థితి ఏమిటి?



**వైరా, కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో రైతులు రుణమాఫీ కాక అప్పుల బాధలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే రుణమాఫీ కానీ రైతులు గురించి ప్రభుత్వం గానీ అధికార పార్టీ నాయకులు గానీ మాట్లాడక పోవడం దురదృష్టకరమని సిపిఎం పార్టీ మండల నాయకులు ఓట్ల శంకర్రావు అన్నారు. ప్రభుత్వ అధికారులు రుణమాఫీ అయిన రైతులు లీస్టును మాత్రమే గ్రామంలో ప్రదర్శించాలని ప్రయత్నిస్తే రుణమాఫీ కానీ రైతుల లిస్టును అందుకు గల కారణాలను తెలియ జేయాలని రైతులతో కలిసి అడ్డుకున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా వెంటనే రుణమాఫీ చేయాలని స్థానిక రైతులు డిమాండ్ చేశారు.

## ఇంటి పన్నుల భారం తగ్గించాలి

- **జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి, ఇండ్లు నిర్మించాలి**
- **వైరా మున్సిపాలిటీ వద్ద ధర్నాను జయప్రదం చేయండి**
- **సిపిఐ(ఎం) నేతలు భూక్యా వీరభద్రం, చింతనిప్పు చలపతిరావు**



**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి**

వైరా మున్సిపాలిటీలో పెరిగిన ఇంటి పన్నుల భారం తగ్గించాలని, జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు కేటాయించాలి. ఇండ్లను నిర్మించాలి. వైరా నియోజకవర్గం కేంద్రంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు డిమాండ్ చేశారు. సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై వైరా మున్సిపాలిటీ వద్ద నేడు చేపట్టిన ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం వైరా మేయిన్ రోడ్డులో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం, చింతనిప్పు చలపతిరావు మాట్లాడుతూ కేరళ తరహాలో పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలని, ఇంటి పన్నులు తగ్గించాలని, డంపింగ్ యార్డ్, రోడ్లు, డ్రైనేజీ నిర్మించాలని, రెషన్ కార్డులు, పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని అన్నారు. చాలి చాలని వేతనాలతో పనిచేస్తూ నిస్వార్థంగా సమాజానికి సేవ చేస్తున్న జర్నలిస్టులను గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం మాయ మాటలతో మభ్యపెట్టి మోసం చెస్తున్నాయని విమర్శించారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తదితర సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ధర్నాలో పార్టీ శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ సభ్యులు గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్ రావు, కొంగర సుధాకర్, షేక్ నాగుల్ పాషా, పైడిపల్లి సాంబశివరావు, రేగళ్ళ మంగయ్య, హరి వేంకటేశ్వరరావు, మాడపాటి మల్లికార్జున్, యనమద్ది రామకృష్ణ, పాసంగులపాటి చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# మరో పోరాటానికి సిద్ధం కండి

(మొదటిపేజీ తరువాయి..)



కొట్టాలని పిలుపుని చ్చారు. రాష్ట్రంలో నెలకొన్న పలు సమస్యలు.... ఎండిన పంటలు, అందని కరెంటు, అందని సాగునీరు, కాలిపోతున్న మోటర్లు తదితర రైతాంగ సమస్యలపై, మంచినీటి కొరత పై అసెంబ్లీ లో మండలి లో పోరాడాల నీ ముఖ్య నేతలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ రిజర్వేషన్ల బిల్లుకు మద్దతుగా గొంతు వినిపించాలని రాష్ట్రం లో గురుకుల పాఠశాలలు నిర్వీర్యమౌతున్న తీరు పై... మాట్లాడాలని కెసిఆర్ సూచించారు. ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్...డిఎ ల పెండింగు... పీఆర్సీ అమలు పై అసెంబ్లీ మండలి వేదికగా ప్రభుత్వాన్ని నిలదీయాల నీ అన్నారు. మహిళలకిచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని కొట్లాడాలి. ఆరు గ్యారంటీల అమలు లో ప్రభుత్వం అనుసరిస్తున్న మోసపూరిత వైఖరిని నిలదీయాలని స్పష్టం చేశారు. విద్యార్థుల ఓవర్సీస్ స్కాలర్షిప్లు విడుదలచేయక పోవడం గురించి మాట్లాడుతూ...వైద్య రంగంలో దిగజారుతున్న ప్రమాణాలు, తదితర ప్రజా సమస్యలపై ఎండగట్టాలని అన్నారు. దళిత బంధును నిలిపివేయడం పట్ల నిలదీయాలని గొర్రెల పెంపకం.. చేపల పంపిణీ సమగ్ర అమలు కోసం.. అసెంబ్లీ మండలి లో ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలు పడుతున్న కష్టాలను, వారి ఆకాంక్షలను అర్థం చేసుకొని వారి గొంతుకగా బి ఆర్ ఎస్ సభ్యులు ఉభయ సభల్లో ప్రభుత్వాన్ని పశ్నించాలని అధినేత కేసీఆర్ నేటి సమావేశంలో దిశా నిర్దేశం చేశారు. కాగా... అధినేత కేసీఆర్ అధ్యక్షతన దాదాపు మూడు గంటల పాటు సాగిన ఎల్పీ సమావేశం పలు అంశాలను చర్చించింది. ప్రజల పక్షాన గట్టిగా పోరాడాలని సమావేశం నిర్ణయించింది.సభల్లో ఇంకా ప్రతిభావంతంగా ప్రజాసమస్యల మీద పోరాడేందుకు సభ్యులను ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకునేందుకు డిప్యూటీ లీడర్లను నియమించనున్నట్టు తెలిపారు. బి ఆర్ ఎస్ అధినేత అధ్యక్షతన జరిగిన ఎల్పీ సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ సహా....శాసన మండలి సభ్యులు, శాసన సభ సభ్యులు పాల్గొన్నారు.

# టీడబ్ల్యూజేఎఫ్‌లో నయా జోష్

- **సభ్యత్వ నమోదు సభ సక్సెస్..**
- **హక్కుల సాధనకు పోరాటాలు**
- **ఇండ్ల స్థలాల సాధనకు ప్రత్యక్ష కార్యాచరణ**






**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) సోమవారం ఖమ్మంలో చేపట్టిన సభ్యత్వ నమోదు సభ విజయంవంతం కావడం పై యూనియన్ హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు మంగళవారం ఫెడరేషన్ ఖమ్మం జిల్లా కమిటీ ప్రకటన విడుదల చేసింది. జిల్లా వ్యాప్తంగా విలేకరులు పెద్ద ఎత్తున తరలి వచ్చి సభ్యత్వ నమోదు చేయించుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపింది. జర్నలిస్టులు ఎదుర్కొం టున్న అన్ని రకాల సమస్యల పరిష్కారానికి తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని యూనియన్ రాష్ట్ర జిల్లా నేతలు భరోసా కల్పించారు. పదవుల కోసం పాకులాడకుండా జర్నలిస్టుల సంక్షేమ ధ్యేయంగా ముందుకు సాగాలని నిర్ణయించారు. జర్నలిస్టుల హక్కుల సాధనకు పోరాటాలు చేయాలని, దీనిలో భాగంగా అన్ని నియోజక వర్గాల వారీగా సభ్యత్వ నమోదు సమావేశాలు నిర్వహించాలని యూనియన్ నేతలు పిలుపుని చ్చారు. జర్నలిస్టుల పై తప్పుడు కేసులు బనాయించి అదుపు ఆజ్ఞల్లో ఉంచుకోవాలని కొందరు ప్రయత్నిస్తుండటం సరికాదని సభ అభిప్రాయపడింది. మండల స్థాయి నుంచి మొదలు జిల్లా కేంద్రం వరకు జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరిం చాలని నేతలు కోరారు. త్వరలో దీనిపై ప్రత్యేక్ష కార్యాచరణ చేపడతామని ప్రకటించారు. ఇప్పటికే వివిధ రాష్ట్రాల్లో ఇండ్ల స్థలాలు కేటాయించిన తీరుని ఫెడరేషన్ స్టడి చేసి అధికారుల దృష్టికి తీసుకువెల్లిందని తెలిపారు. రానున్నవిద్యా సంవత్సరంలో జర్నలిస్టుల పిల్లలకు విద్యాసంస్థల్లో యాభై శాతం రాయితీ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేసారు. జర్నలిస్టులపై భౌతిక దాడులను అరికట్టాలని ఫెడరేషన్ నాయకులు కోరారు. అక్రిడేటెడ్ జర్నలిస్టుల ఇండ్లల్లో జరిగే శుభకార్యాల కోసం ప్రభుత్వ కమ్యునిటీ, ఫంక్షన్ హాల్స్ ఉచితంగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అన్ని సౌకర్యాలతో కూడిన ప్రెస్ క్లబ్‌ని జిల్లా కేంద్రంతో పాటుగా నియోజక వర్గ కేంద్రాల్లో ఏర్పాటు చేయాలని కోరారు. అక్రిడిటేషన్ కార్డులు , హెల్త్ కార్డులు తక్షణం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సభలో మొత్తం 205 సభ్యత్వాలు నమోదైయ్యాయి. నియోజక వర్గాల వారిగా సభ్యత్వ నమోదుకు ప్రణాళిక రూపొందించారు.

# మనీష్ మృతికి సిపిఎం జిల్లా కమిటీ నివాళులు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

సిఐటియు ఎస్.డబ్ల్యూ.ఎఫ్. ఆర్టీసి ఖమ్మం జిల్లా నాయకులు పిట్టల సుధాకర్ కుమారుడు మనీష్ ఆదివారంనాడు ఆళ్ళగడ్డలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. మరణవార్త తెలిసిన వెంటనే సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పోతినేని సుదర్శన్‌రావు, పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావులు మరియు ఇతర జిల్లా నాయకులు శ్రీసిటీలో నివాసముంటున్న సుధాకర్ ఇంటికి వెళ్ళి మనీష్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయస్సులోనే ప్రమాదవశాత్తూ మరణించటం దురదృష్టకరమని, కుటుంబానికి తీరని లోటని అన్నారు. సుధాకర్ కుటుంబానికి సానుభూతి, జిల్లా కమిటీ నుండి సంతాపం తెలియజేసినట్లు నున్నా తెలిపారు. మనీష్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్, కళ్యాణం వెంకటేశ్వరరావు, వై. విక్రమ్, జిల్లా నాయకులు తుమ్మ విష్ణువర్ధన్, బండారు రమేష్, ఆర్. ప్రకాష్, సదానందం, టి.ఎల్.నర్సయ్య, పగడాల నాగేశ్వరరావు, ఆర్టీసి ఎస్.డబ్ల్యూ. ఎఫ్.రాష్ట్ర నాయకులు వి.ఎస్.రావు, లింగమూర్తి, జె.నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# ఖమ్మం జిల్లాలో ఒక ఎకరం ఎండి పోవద్దు



- రాష్ట్ర మంత్రి పొంగులేటి
- ఆర్థిక పరిస్థితులను బాగు చేస్తూ హామీల అమలు.....
- రాబోయే వారం రోజులలో రైతు భరోసా, సన్న వడ్ల బోనస్ నిధులు జమ
- 11 కోట్లతో అమ్మగూడెం లింకు రోడ్ల నిర్మాణానికి చర్యలు
- నేలకొండపల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

రాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితులను బాగు చేస్తూ ప్రజలకు ఇచ్చిన ఒక్కో హామీని అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి, నేలకొండపల్లి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసారు. మంత్రి మండలంలోని అనాసాగర్ లో ఎం.జి.ఎం.ఆర్. ఈ.జి.ఎస్. నిధులు 18.50 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, నాచేపల్లిలో 30 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, అమ్మగూడెం 20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, రాజేశ్వరపురంలో 30 లక్షలతో పూర్తి చేసిన సీసీ రోడ్ల నిర్మాణాలను, చెరువు మాదారం రాజారాం పేటలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరప తి సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సహకార సంఘం పెట్రోల్ బంకును, చెరువు మాధారంలో ఎం.జి.ఎన్. ఆర్.ఈ.జి. ఎస్. నిధులు 20.80 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభోత్సవం చేసారు.సదాశివాపురం ఎస్సీ కాలనీలో సి.ఆర్.ఆర్. నిధులు 20 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్లకు, చెరువు మధారంలో ఎస్సీ కాలనీ లో సి.ఆర్.ఆర్. నిధులు 20 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడు తూ గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనుల నిర్మాణం జరిగిన వెంటనే వివరాలను ఎం.బి. రికార్డులను నమోదు చేసి వివరాలను అప్ డేట్ చేయాలని, నిర్మాణం జరిగిన వాటికి బిల్లుల చెల్లింపులు పూర్తి చేస్తామని తెలిపారు. పంటలకు ఎక్కడా ఇబ్బందులు రాకుండా నీటి పారుదల శాఖ, పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, జిల్లాలో ఎక్కడా ఒక ఎకరం ఎండిపోవద్దని, చివరి ఆయకట్టు వరకు సాగునీరు తప్పనిసరి గా అందేలా చూడాలని మంత్రి అన్నారు. సదా శివపురం గ్రామానికి గతంలో ఉపాధి హామీ పథకం క్రింద సిసి రోడ్లు, డ్రైయిన్లు ఇచ్చామని, ప్రస్తుతం మరో 20 లక్షల రూపాయలు మంజూరు చేసామని, బాలసముద్రం కాల్వ రోడ్డు పనులు పది రోజులలో మొదలవు తాయని, ఎస్సీ కమ్యూనిటీ కోసం ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. చెరువు మాధారంలో 20.80 లక్షలతో నిర్మించి న సీసీ రోడ్లను ప్రారంభించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ, ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ ప్రజలకు ఇచ్చిన ఒక్కొక్క హామీ అమలు చేస్తున్నామని అన్నారు. రాబోయే వారం రోజులలో రైతు భరోసా, బోనస్ నిధులు విడుదల చేస్తామని అన్నారు. కార్పోరేట్ పాఠశా లలకు ధీటుగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ విద్యాలయాలు నిర్మిస్తున్నామని అన్నారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆర్టిసి బస్సులలో ఉచిత ప్రయాణం వంటి పథకాలను మహిళల కోసం అమలు చేస్తున్నామని అన్నారు. అమ్మగూడెం గ్రామంలో రాబోయే వర్షా కాలం లోపు పెండింగ్ రోడ్డు పనులు కూడా మంజూరు చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. గ్రామం నుంచి 4 లింక్ రోడ్లను సుమారు 11 కోట్లతో మంజూరు చేసి టెండర్లు పిలిచామని, ఈ వేసవి కాలంలోనే ఆ రోడ్డు పనులు పూర్తి చేస్తామని మంత్రి అన్నారు. గ్రామ సభలో ప్రజలు కోరుకున్న లింక్ రోడ్లను మంజూరు చేసుకున్నామని, మార్చి నెలాఖరు లేదా ఏప్రిల్ మొదటి వారంలో ఈ పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారాములు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## వైరాకు కోటా కంటే ఎక్కువ ఇళ్లు

- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కో నియోజక వర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లు ఇస్తే... స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ విజ్ఞప్తి మేరకు గిరిజనులు ఎక్కువగా ఉన్న ఈ నియోజక వర్గానికి కోటా కంటే ఎక్కువ ఇళ్లు ఇస్తానని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. వైరా నియోజకవర్గ పర్యటనలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో అనంతరం పుణ్యపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... గత ప్రభుత్వం చేసిన అప్పులను ప్రతి నెలా రూ.6,500కోట్లు చొప్పున చెల్లిస్తూనే రాష్ట్ర ప్రజలకు కావాల్సిన అన్ని మౌలిక అవసరాలను తీరుస్తున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ కాస్త ఆలస్యమైనా నెరవేరుస్తూ వస్తున్నామన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు, పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఉచిత విద్యుత్, రైతు భరోసా, రైతు రుణమాఫీతో పాటు దేశ చరిత్రలో ఒకే ఏడాదిలో 56వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దేనన్నారు. ఈ వారం చివరిలోగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని నియోజకవర్గ గ్రామాల్లోని అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. ఎవరూ అధైర్యపడొద్దని రాబోయే మూడు, నాలుగేళ్లల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పేదలందరికీ ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సీపీ సునీల్ దత్, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, సూతగాని జైపాల్, గుమ్మా రోశయ్య, సీతారాములు, నర్సిరెడ్డి, గోసు మధు, వెంకట కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ముదిగొండ మండలం వెంకటాపురంలో కట్ల రంగమ్మ ఇటీవల చనిపోగా వారి కుటుంబాన్ని, మేడేపల్లిలో సామినేని హరి ప్రసాద్ భార్య ఇటీవల చనిపోగా వారి కుటుంబాన్ని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. వారి చిత్రపటాలకు పూలు వేసి నివాళులు అర్పించారు. ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు.

# పూలే, అంబేద్కర్ స్ఫూర్తితో... కులవివక్షపై పోరాటాలు

- ప్రణయ్ హత్య కేసుపై కోర్టు తీర్పు హర్షనీయం
- కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**




నేటి ఆధునిక యుగంలో కూడా గ్రామ సీమల్లో కులవివక్ష అంటరానితనం ప్రత్యక్షంగా, పట్టణాల్లో పరోక్షంగా కొనసాగుతుందని దీనిని సహించబోమని ఏప్రిల్ నెలలో జరుగు ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు. మంగళవారం ఖమ్మం ఎన్ ఎస్ పి క్యాంపు మంచికంటి ఫంక్షన్ హాల్ లో జరిగిన కేవీపీఎస్ జిల్లా స్థాయి సమావేశం కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ముత్తమాల ప్రసాద్ జిల్లా ఉపాధ్యక్షులు పాపిట్ల సత్యనారాయణ లు అధ్యక్షవర్గంగా వ్యవహరించారు లిముఖ్యఅతిథిగా హాజరైన కేవీపీఎస్ రాష్ట్ర ప్రదాన టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ... నేటికి దళితులకు గుడి ప్రవేశం లేని గ్రామాలు, బతుకమ్మ ఆడనీయని గ్రామాలు, క్షవరం చేయకపోవడం,దసరా పండుగ సందర్భంగా జమ్మి ఆకు తెంపారని దాడి, హెూటళ్ళలో రెండు గ్లాసుల పద్ధతి, పాఠశాలల్లో దళితులు మధ్యాహ్న భోజనం వంట చేస్తే విద్యార్థులు తినకపోవడం రచ్చబండ మీద కూర్చొనియ్యకపోవడం వంటి కులవివక్ష రూపాలు కొనసాగున్నాయని చెప్పారు. కులదురహంకార హత్యలకు భావితరం బలవుతుందని చెప్పారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల సాగర్, కొమ్ము శ్రీను నకిరేకంటి చిరంజీవి సర్వేశ్వర్ రావు నరేష్ పగిడికత్తుల నాగేశ్వర్ రావు మద్దాల ప్రభాకర్ ఎస్ కె సైదులు, భద్రయ్య తిరుమల్ రావు,ఏర్పుల రాములు ఐద్వా డి వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శులు బండి పద్మ ఎం డి బషీర్ ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు సుధాకర్ నందిపాటి పావని, నకిరేకంటి కుమారి తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ జమ్మిబండ స్కూల్‌లో లెడ్ కాన్ఫరెన్స్





ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

జమ్మిబండ నారాయణ పాఠశాలలో నర్సరీ పిపి1 , పిపి2 క్లాసులకు లెడ్ కాన్ఫరెన్స్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథి గా ఖమ్మం 50వ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ విచ్చేసి తిలకించి పిల్లల్ని కొనియాడారు . పిల్లలు సెంట్రల్ ఆఫీస్ టి.ఎల్.ఎం లు చాలా చక్కగా తల్లితండ్రులకు వివరించారు . అన్ని నెలల యాక్టివిటీస్ తల్లితండ్రులకు వివరించారు . సంవత్సరం మొత్తం జరిగిన యాక్టివిటీస్ మరియు బోధనాంశాలు చూపరులకు చూపడం జరిగింది . ఈ కార్యక్రమం ఏజీఎం రాంకీ ఆధ్వర్యం లో జరిగింది. ఈ కార్యక్రమం లో ఆర్ ఐ క్రాంతి, కో ఆర్డినేటర్ లు ప్రవీణ్ , వినోద, నీలిమ ఏవో నరసింహ రావు పాల్గొన్నారు.

## సామినేని హరిప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పొంగులేటి



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ముదిగొండ మండల మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ సతీమణి ఇటీవలే అకాల మరణం పొందగా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి సామినేని హరిప్రసాద్ ను కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పొంగులేటి వెంట ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు, తుళ్ళూరు బ్రహ్మయ్య, మద్దినేని బేబీ స్వర్ణకుమారి, పొంగులేటి శ్రీనన్న ముదిగొండ మండల ఇన్చార్జి దేవరపల్లి ఆనంతరెడ్డి మరియు ముదిగొండ మండల నాయకులు, పొంగులేటి శ్రీనన్న అభిమానులు పాల్గొన్నారు.

# ప్రశాంతి హాస్పిటల్ మరో ఘనత

- మరో మహిళకు పునర్జన్మనిచ్చిన వైద్యులు
- ఆసుపత్రి రుణం ఎప్పటికీ తీర్చుకోలేను... పేషంట్ షేక్ నజీమా
- "ప్రశాంతి"లో అత్యంత అరుదైన శస్త్రచికిత్స
- 6 గంటల ఆపరేషన్తో మహిళ ప్రాణాన్ని కాపాడిన వైద్య బృందం




ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ప్రశాంతి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నాకు పునర్జన్మనిచ్చిందని, బ్రతకను అనుకున్న నాకు ఎంతో కష్టపడి ఆపరేషన్ చేసి నన్ను బ్రతికించిన డాక్టర్ ల రుణం ఎప్పటికీ తీర్చుకోలేనని పేషెంట్ షేక్ నజీమా భావోద్వేగంతో తెలిపింది. ఖమ్మం నగరంలోని ప్రశాంతి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ప్రాణాపాయస్థితిలో ఉన్న ఓ మహిళకు అరుదైన శస్త్రచికిత్స చేసి ప్రాణాలు కాపాడిన సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆసుపత్రి వైద్యులు యం.డి జనరల్ మెడిసిన్ డాక్టర్ కేసోజు భరత్ బాబు, సర్జికల్ గ్యాస్ట్రో సీనియర్ వైద్యులు డాక్టర్ బసవయ్య చౌదరి, అనస్తీషియా వైద్యులు డాక్టర్ కుసువరాజు రవి, యూరాలజిస్ట్ వైద్యులు డాక్టర్ జీవన్ కుమార్, శస్త్ర చికిత్స వైద్యులు డాక్టర్ హేమంత్ లు మాట్లాడారు. కోదాడకు చెందిన షేక్ నజీమా (40) అనారోగ్యంతో బాధపడుతూ.. హైదరాబాద్ ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో 11 రోజులుగా ఉండి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి శస్త్ర చికిత్స చేస్తామని ఆపరేషన్ థియేటర్ లోకి తీసుకెళ్లి పొట్ట భాగంలో ఓపెన్



చేసి పేగులు, గర్భసంచి, మూత్ర నాళాలు గడ్డలతో అతుక్కుని ఉన్నాయి. ఆపరేషన్ చేస్తే పెద్ద ప్రాణానికి ప్రమాదమని కుట్లువేసి కోదాడకు పంపారని తెలిపారు. ఆరోగ్యం బాగా క్షీణించి ప్రాణాపాయ స్థితిలో ఉన్న మహిళను ఖమ్మం ప్రశాంతి ఆసుపత్రికి తీసుకువచ్చారు. వైద్యులు అన్ని పరీక్షలు నిర్వహించి పేషెంట్ కు అన్ని రకాలుగా ధైర్యం చెప్పి కొన్ని రోజులు పరిశీలనలో ఉంచి సుమారు 6 గంటల పాటు శ్రమించి అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించి 10రోజులు ఐసీయూలో 24గంటలు అబ్జర్వేషన్ లో ఉంచి, ఏ ప్రాబ్లం రాకుండా ఇటు వైద్యులు, సిబ్బంది నజీమా ప్రాణాలు కాపాడడానికి ఎంతో శ్రమించి 11వ రోజున డిశ్చార్జ్ చేస్తున్నామని తెలిపారు. ఇది అత్యంత అరుదైన శస్త్ర చికిత్స అన్నారు. ఖమ్మంలో హైదరాబాద్, విజయవాడ లాంటి కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా సామాన్య ప్రజలకు అత్యంత ఖరీదైన వైద్యాన్ని కూడా అతి తక్కువకు చేసి ప్రాణాలను కాపాడుతున్నామని వైద్యులు స్పష్టం చేశారు. కార్పొరేట్ పేరుతో సుదీర్ఘ ప్రాంతాలకు తరలివెల్లి ఆందోళన చెందవద్దని, ఖమ్మంలోని మెరుగైన అన్ని విభాగాలు, క్రిటికల్ కేర్ కు సంబంధించి వైద్యం ప్రశాంతిలో అందుబాటులో ఉందని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు వరంగల్, నల్గొండ, కృష్ణ జిల్లాలతో పాటు ఇతర జిల్లాలకు సంబంధించిన ప్రజలు వైద్యం కోసం ప్రశాంతి హాస్పిటల్ లను ఆశ్రయిస్తున్నారని, వారి ప్రాణాలను కాపాడే భాధ్యత ప్రశాంతి హాస్పిటల్ ది అన్నారు. విలేకరుల సమావేశంలో ప్రశాంతి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మేనేజ్మెంట్ చింతోజు మధుసూదన్, సిబ్బంది బీరుబాబు, శివ, నరేష్, ప్రదీప్, పేషెంట్ నజీమా కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వార బంధీ సడలించాలి..

- ఆయకట్టు చివరి భూములకు సాగు నీరు అందించాలి
- ధాన్యం బోనస్, రుణమాఫీ, రైతు భరోసా పెండింగ్ విడుదల చేయాలి
- మిర్చి మద్దతు ధర క్వింటాకు రూ 25 వేల రూపాయలు
- ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి
- రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి
- తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు వినతి పత్రం

వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి

ఖమ్మం జిల్లా లో మిర్చి బోర్డు ఏర్పాటుకు చొరవ చూపాలి అని, మిర్చి క్వింటాళ్ల కు ఇరవై ఐదు వేల రూపాయలు మద్దతు ధర నిర్ణయించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నా ఫెడ్ మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలి అని కోరుతూ మంగళవారం వైరా మండలం పుణ్యపురం గ్రామం లో ఇందిరమ్మ ఇళ్లు శు కుస్తాపన కార్యక్రమం కు ముఖ్య అతిథిగా



హాజరైన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పోంగులేటి శ్రీనివాస రెడ్డి గారికి తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ఖమ్మం జిల్లా లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి కి వివరించారు, ఖమ్మం జిల్లా లో 80 వేల ఎకరాల్లో మిర్చి పంట సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, గత రెండు సీజన్లో మిర్చి క్వింటాళ్ల కు ఇరవై ఐదు వేల రూపాయలు ధర ఉంటే నేడు 12, 13 వేల రూపాయలు ధర మాత్రమే రైతులు పొందుతూ ఉన్నారు అని అన్నారు. మిర్చి ఎగుమతులు,దేశీయ అవసరాలు, నూతన వంగడాలు పై తెగుళ్ల వైరస్ ల పై పరిశోధనలు సమగ్ర విధానం కోసం దేశంలో అత్యధిక విస్తీర్ణంలో మిర్చి సాగు అవుతు నాణ్యమైన మిర్చి దిగుబడులు సాధించిన ఖమ్మం జిల్లా లో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాల్సిన అవస రం ఉందని వివరించారు వైరా మండలంలో సన్న రకాల ధాన్యం బోనస్ 3000 మంది రైతులకు 9 కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉందని ఖమ్మం జిల్లా లో 23,345, మంది రైతులకు 65 కోట్ల రూపాయలు పెండింగ్ ఉందని వివరించారు. రుణమాఫీ కోసం రైతులు ఎదురుచూస్తున్న పరిస్థితి నెలకొంది అన్నారు, రైతు భరోసా అలస్యం అవుతుంది అని అన్నారు. ఖమ్మం జిల్లా లో సాగర్ ఆయకట్టు పరిధిలో,ఇతర ప్రాజెక్టులు పరిధిలో వారబంధి ఎత్తివేసిన ఆయకట్టు పరిధిలో చివరి భూములకు సాగు నీరు అందించి పంటలు ఎండిపోకుండా కాపాడాలి అని విజ్ఞప్తి చేశారు. సిరిపురయపుణ్యపురం కుర్నవల్లి లింక్ రోడ్డు బిటి రోడ్డు చేయాలని కోరారు. మంత్రి పోంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యలు పరిష్కారం చేయుటకు తనవంతు ప్రయత్నాలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా నాయకులు తోట నాగేశ్వరరావు,మాజీ సర్పంచ్ పారుపల్లి కృష్ణారావు,కట్టా దుర్గయ్య, చలపతి రెడ్డి, అయిలూరి శేషు రెడ్డి, వడ్లమూడి మధు, అమరనేని కృష్ణ, మాడపాటి రాజేష్, రైతులు పాల్గొన్నారు.

# విప్లవ కమ్యూనిస్టు యోధుడు..

- ప్రతిఘటన పోరాట సారథి..
- కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్(రవన్న)
- సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ
- కామ్రేడ్ పిపి, కామ్రేడ్ సాధినేని వెంకటేశ్వరరావు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ప్రతిఘటన పోరాట యోధుడు సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర విభజన తరువాత తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసిన కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్(రవన్న) తొమ్మిదవ వర్ధంతి సభ మార్చి 11న( మంగళవారం) కామ్రేడ్ ఆవునూరి మధు అధ్యక్షతన భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించారు. ముందుగా ఖమ్మం నగరంలోని జిల్లా పరిషత్ సెంటర్ నుండి ప్రారంభమైన ప్రజా ప్రదర్శన వైరా రోడ్డుమీదుగా పాత బస్టాండ్, రిక్కబజార్ హై స్కూల్ గ్రౌండ్ మయూరి సెంటర్ మీదుగా భక్తరామదాసు కళాక్షేత్రంకు చేరుకున్నది. ప్రజా ప్రదర్శన అగ్రభాగాన సిపిఐ(ఎంఎల్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి పి ప్రసాద్ గారు, తెలంగాణ అధికార ప్రతినిధి ఎస్ వెంకటేశ్వర రావు గారు, ఏఐకేఎంఎస్ గౌరవ అధ్యక్షులు వి కోటేశ్వరరావు, ఐఎఫ్ టి యు రాష్ట్ర కార్యదర్శి ఎం శ్రీనివాస్, గౌని ఐలయ్య, బండారు ఐలయ్య, పి ఓ డబ్ల్యు ఝాన్సీ, మంగ తదితరులు నాయకత్వం వహించారు. అనంతరం భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగిన సభలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి పి ప్రసాద్ మాట్లాడుతూ... సూక్ష్మస్థాయి లో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీకి చెందినవాడు. అలాంటి విప్లవకారుడి వర్ధంతి సభ జరిపి హక్కు మా పార్టీకి తప్ప మరెవరికి లేదనడం, అనవసర చర్చ చేయడం మాస్ లైన్ పార్టీకి తగదని హితవు




చెప్పారు. విద్యార్థిగా ఉన్నప్పుడే విప్లవోద్యమంలో ఆకర్షింపబడిన కామ్రేడ్ రవన్న ప్రతిఘటన పోరాట పంథాని విశ్వసించి అమలు జరిపాడు.



ఆచరణలో సరైన గుణపాఠాలు తీసుకుంటూ గోదావరిలోయ ప్రాంతంలో ఉద్యమాన్ని నిర్మించడమే కాదు, రాష్ట్ర ఉద్యమానికి నాయకత్వం వహించాడు. కేంద్ర కమిటీ సభ్యులుగా పనిచేశారు. కామ్రేడ్ రవన్న మరణించిన ఆరు సంవత్సరాల తర్వాత ఏర్పడిన మస్ లైన్ వారికి రాష్ట్ర కార్యదర్శి ఎలా అవుతారని ప్రశ్నించారు. రాజకీయాలలో రాజకీయ విలువలు, నైతిక విలువలు, సంస్థ గత విలువలు నిర్మాణ విలువలు ఉంటాయని కూడా తెలియని విధంగా మాట్లాడటం మాస్ లైన్ కే చెల్లింది. 1980 నుండి రవన్న కొన్ని విధానపరమైన తీవ్ర భేదాభిప్రాయాలు ఉన్నాయని, రాజకీయ వారసత్వాన్ని మేమే కొనసాగిస్తున్నామని మాస్ లైన్ వక్రీకరణకు, అబద్దాలకు అసత్యాలకు దుర్మార్గానికి వడికట్టడం ఏ ప్రయోజనం కోసం అని ప్రశ్నించారు. గత విషయాలు బయటపెట్టి తమ సంకుచితత్వాన్ని బయటపెట్టుకున్నారని, ఇటీవల ఎన్నికలలో తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలకు రాజకీయ



ప్రతినిధులుగా, రాజ్య ప్రతినిధులుగా అనుభవించడం కాంగ్రెస్కు ఓట్లు వేయించడం వీరి విధానానికి కామ్రేడ్ రవన్న ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించే వారు కాదని వారు అన్నారు. వీరిని షరతులతో కూడిన మద్దతు కాదు, విమర్శనాత్మక మద్దతూ కాదు. ఇలాంటి మాస్ లైన్ మా పార్టీపై మా నాయకత్వంపై బురద జల్లే ప్రయత్నాలను ఇకనైనా కట్టి పెట్టాలన్నారు. నేటికి రాజకీయ ప్రాముఖ్యత ఆచరణ చేసేందుకు నాయకత్వం శ్రేణులు ముందుకు సాగాలన్నారు. సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ అధికార ప్రతినిధి కామ్రేడ్ సాదినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ సభలో చాలామందికి కామ్రేడ్ రవన్నకు తెలిసిన వారే ఉన్నారని, నేటి ప్రపంచవ్యాప్తంగా మితవాద శక్తులు తీవ్రవాదం శక్తులు అధికారం చేపడుతున్నాయని, ట్రంపు మరోసారి అధ్యక్షులు ఎన్నికైన తర్వాత పరిణామాలు శరవేగంగా మారుతున్న స్థితిలో శ్రామిక వర్గం పైన, కార్మిక వర్గం పైన తీవ్రతరమవుతున్నాయి. దేశంలోని ఆదివాసీల పైన యుద్ధం సాగిస్తుంది. దీన్ని వ్యతిరేకిస్తూ ఆదివాసీలు పోరాడుతున్నారు. నక్సలిజాన్ని అంతమొందిస్తామని కేంద్రం ప్రభుత్వం ప్రకటిస్తుంది. మధ్య భారతంలో వైమానిక దాడులు చేస్తున్నారు. ప్రజలను సంఘటిత పరుస్తూ సమరశీలశక్తుల ఉద్యమాలను, ప్రజల హక్కులు కాపాడుకోవడానికి సమరశీల శక్తులను ఐక్యత నేటి అవసరం అన్నారు. ఈ సభలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ వి కోటేశ్వరరావు, అరుణోదయ నాగన్న, గౌని ఐలయ్య, డేవిడ్ కుమార్ ,బండారు ఐలయ్య, విప్లవ కుమార్, గౌని నాగేశ్వరరావు, రాజేంద్రప్రసాద్, కోలా లక్ష్మీనారాయణ, జజ్జూర్ వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భీమ్ దీక్షా యాత్ర ను జయప్రదం చేయండి !

- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాక



**ముదిగొండ, కెరటం న్యూస్**

నేలకొండపల్లి బౌద్ధ స్తూపం వద్ద జరిగే భీమ్ యాత్రను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం రాత్రిమండలం పరిధిలోని వెంకటాపురం గ్రామంలో బంకా మల్లయ్య నివాసం లో గోడ పత్రికలను విడుదల చేశారు ఈ సందర్భంగా వారు విస్తృత ప్రచారం చేపట్టిన వారు కాన్షిరాం జయంతి నుండి అంబేద్కర్ జయంతి వరకు రాష్ట్రవ్యాప్తంగా జరిగే యాత్రలో భాగంగా ఈనెల 15 న బౌద్ధ స్తూపం వద్దకు చేరుకుంటుందని స్వేరో జిల్లా అధ్యక్షులు మొండితోక ఈదయ్య తెలిపారు ప్రతి గ్రామం నుండి దళిత యువకులు గురుకులాల తల్లిదండ్రులు తరలిరావాలని సభను జయప్రదం వారు కోరారు ముఖ్య అతిథిగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారూ హాజరుకానున్నట్లు ఆయనతో పాటు యాత్రలో 500 మంది స్వేరోస్ రానున్నట్లు వారు తెలిపారు ఉదయం 5 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు భీమ్ యాత్ర విశేషాలు ఉంటాయని వారు 2000 లమంది తరలించనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమం లో బంకా మల్లయ్య వినుకొండ రమేష్ మరియు కస్తాల తదితరులు పాల్గొన్నారు.

## తలసేమియా చిన్నారులకు సదరం వస్తుంది

- డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్‌గౌడ్
- సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చిన్నారులకు మందులు పంపిణీ



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఎన్నో ఏళ్ళుగా తలసేమియా, సికెల్ సెల్ చిన్నారులు ఎదురు చూస్తున్న సదరం సర్టిఫికెట్ త్వరలోనే జారీ కానుందని డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్ అన్నారు. మంగళవారం ఖమ్మంలోని సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయం వద్ద తలసేమియా చిన్నారులకు ఉచిత మందులను పంపిణీ చేసి, సింగిల్ పేరెంట్‌గా ఉండి చిన్నారులను కాపాడుకుంటున్న మహిళలను ఘనంగా సత్కరించారు. సంస్థ ఫౌండర్ ప్రొద్దుటూరి అనిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ రాజశేఖర్‌గౌడ్ పాల్గొని చిన్నారులకు మందులు అందజేసి మాట్లాడారు. ప్రభుత్వం 20216 ఏడాదిలో 19 జబ్బులకు సదరం సర్టిఫికెట్ జారీ చేసేదుకు 2016 ఏడాదిలో జీవో నెంబర్ 5ను తీసుకొచ్చిందని, ఆ జీవో నాటి నుండి అమలు లోకి రాలేదన్నారు. తాజాగా జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ చొరవతో తలసేమియా, సికిల్‌సెల్ జబ్బులకు సదరం సర్టిఫికెట్ జారీ అయేలా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. సదరం వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసిన 19 జబ్బుల్లో తలసేమియా, సికిల్‌సెల్ వ్యాధి కూడా ఉందన్నారు. త్వరలోనే జిల్లా కలెక్టర్‌ను కలిసి తలసేమియా, సికిల్‌సెల్ చిన్నారులందరికి ఒకేసారి సర్టిఫికెట్లు జారీ అయేలా కోరదామని అన్నారు. ఈ సర్టిఫికెట్ వస్తే చిన్నారుల కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ బాధ్యులు ఈ సర్టిఫికెట్లు కోసం చిన్నారులతో దరఖాస్తులు చేయించాలని సూచించారు. తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులను తల్లిదండ్రులు లేకపోయినా నాయనమ్మలు, అమ్మమ్మలు, తండ్రి లేకపోయినా తల్లి పోషిస్తూ కంటికి రెప్పలా ఉండి కాపాడుకుంటుండడం అభినందనీయమన్నారు. వీరందరికి సంస్థతో పాటు తాము అండగా నిలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డి.నారాయణమూర్తి, జాబిశెట్టి రేణుక, లక్ష్మీదీపా, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ శ్రీనివాస్, విద్యాక్షేత్ర స్కూల్ కరస్పాండెంట్ భాగ్య, అనురాధ, సంస్థ బాధ్యులు ప్రొద్దుటూరి పావని, ప్రొద్దుటూరి రవిచందర్, ఉదయ్‌భాస్కర్ పాల్గొన్నారు.

# నల్ల చట్టాలను రద్దు చేసే వరకు పోరాటం

- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం

**ఖమ్మం అర్బన్, కెరటం న్యూస్**

వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిన నల్ల చట్టాలను రద్దు చేసేంత వరకు పోరాటం ఆగదని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రఘునాథపాలెం మండల సమితి మూడవ మహాసభ-మండల పరిధిలోని వి. వెంకటాయపాలెం గ్రామంలో మంగ్యా నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సభలో బాగం హేమంతరావు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ పాలన సాగిస్తుందని బాగం ఆరోపించారు. దేశంలో 50 శాతానికి పైగా ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసి కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. ఢిల్లీలో గతంలో రైతులు



ఆందోళన నిర్వహించినప్పుడు మూడు నల్ల చట్టాలను రద్దు చేస్తామని చెప్పి మరల ఇప్పుడు వాటిని దొడ్డి దారిన అమలు చేసేందుకు ప్రయత్నిస్తుందన్నారు. వ్యవసాయ -రంగంపైనే ఆధారపడి అన్ని రంగాలు పని చేస్తుంటాయని అటువంటి రంగానికి బడ్జెట్లో నిధులు కేటాయించకుండా సవతి తల్లి ప్రేమను కనబరుస్తుందన్నారు. స్వామినాథన్ సిఫారసులను అమలు చేయకుండా -వ్యవసాయ రంగానికి ప్రాధాన్యతనివ్వడం లేదని తెలిపారు. ఖమ్మంలో మిర్చి బోర్డును ఏర్పాటు చేసి క్వింటాకు రూ. 25వేలు కొనుగోలు చేయాలని బాగం డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో పోడు రైతులతో పాటు సాధారణ రైతులు ధరణి పోర్టల్ వల్ల ఎన్నో ఇబ్బందులు పడ్డారని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కూడా ఇప్పటికీ ఆ సమస్యను పరిష్కరించలేదని వెంటనే అర్హులైన వారికి పాసుపుస్తకాలు అందించాలని డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యలపై తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు సాగిస్తామన్నారు. ఈ మహాసభలో రైతు సంఘం జిల్లా -అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, -మండల కార్యదర్శి శాఖమూరి శ్రీనివాసరావు, రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు బానోత్ రవి, బాగం ప్రసాద్, భూక్యా జామ్లా, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**రైతు సంఘం మండల నూతన కమిటీ ఎన్నిక :** తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రఘునాథపాలెం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బానోత్ రవి, కార్యదర్శిగా బాగం ప్రసాద్, ఉపాధ్యక్షులుగా జర్పుల ప్రసాద్, వెంకయ్య, బానోత్ బిలియా, సహాయ కార్యదర్శులుగా వెంకటేశ్వర్లు, శంకర్ లాల్, కృష్ణా తో పాటు 23 మంది కౌన్సిల్ సభ్యులను మహాసభ ఎన్నుకుంది.